## పాఠశాల డ్యూయల్ డెస్క్ బెంచీల బహూకరణ

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎయిడెడ్ వైదిక పాఠశాలలో 1993,94 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు ఇటీవల గెట్ టు గెదర్ ప్రోగ్రాం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఏదో ఒక సహాయం అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులను సంప్రదించగా డ్యూయల్ డెస్క్ బెంచీల అవసరాన్ని వారి ముందుంచారు. వెంటనే ఆ బ్యాచ్ విద్యార్థులు తల కొంత డబ్బును ప్రోగు చేసి సుమారు రూ. 50 వేల విలువ కలిగిన 15 డ్యూయల్ డెస్క్ బెంచీలను గురువారం పాఠశాలకు అందించారు. ఈ మేరకు ఆ బెంచ్‌లను పదవ తరగతి గదిలో ఏర్పాటు చేయగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. సౌకర్యాలతో పాటు పాఠశాల అభ్యున్నతిపై ఈ ఏడాది ఎస్ఎస్‌సి పరీక్షల్లో 100% ఫలితాలతో పాటు 10 జిపిఎ సాధించాలని ఆకాంక్షించారు. అంతకు ముందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాలువాతో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యోగేంద్ర, వెంకటేష్, నారాయణ, బాలగోపాల్, రవిందర్, రాంసింగ్, రాధిక, శోభ పాల్గొన్నారు.


పాఠశాలకు డ్యూయల్ బెంచీలు బహూకరిస్తున్న దృశ్యం

## ప్రాథమిక వైద్య కేంద్రాలలో కుక్క, పాము, తేలు కాటుకు మందులు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.సిద్దప్ప**

**గద్వాల , సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా పరిధిలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఆసుపత్రిలో కుక్క కాటుకు, పాము కాటుకు, తేలు కరిచినచో దీని కొరకు అవసరమైన వ్యాక్సిన్లు, ఇంజక్షన్లు మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సిద్దప్ప తెలియజేశారు. అదే విధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో ఎవరికైనా కుక్క కరిచిన, పాము కరిచిన, లేదా తేలు కుట్టినచో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించి తొందరగా చికిత్స చేసుకోవాలని కోరారు. అదే విధంగా మంత్రగాళ్లను, భూతవైద్యులను, నాటు వైద్యుల, దగ్గరికి వెళ్లి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని జిల్లా ప్రజలకు పత్రికా ముఖంగా తెలియజేస్తున్నారు.



## గుడి నిర్మాణానికి నగదు విరాళం..

**కొత్తకోట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీఅమ్మ భవాని దేవాలయంలో నూతనంగా నిర్మితమవుతున్న ఆలయ శిఖర పనుల కొరకు కొత్తకోట రియల్ ఎస్టేట్ ఏజెంట్ మిత్రులు 6600 రూపాయలను గుడి ట్రస్టుకు విరాళం అందజేశారు. కొత్తకోటలో అతి సుందరంగా నిర్మితమవుతున్న అంబ భవాని ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ గ్రూప్ అధ్యక్షుడు దేశి పెంటన్న యాదవ్, వెంకటన్న గౌడ్, రామాచంద్రారెడ్డి, వెంకటేష్ యాదవ్, సిరిగిరి ఈశ్వర్, కురుమూర్తి యాదవ్, భాస్కర్ ముదిరాజ్, ఆంజనేయులు, ప్రేమ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.


విరాళం అందజెస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు

## నాటుసారా అమ్మిన వ్యక్తికి జరిమాన..

**భూత్పూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** నాటుసారా అమ్ముతూ పట్టుపడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి రు.లక్ష జరిమానా విధించిన సంఘటన భూత్పూర్ పట్టణం ఎనిమిదో వార్డు పోతుగుట్టతండాలో గురువారం చోటుచేసుకుంది. జడ్చర్ల ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ ఎస్సై నాగరాజు కథనం ప్రకారం తండాకు చెందిన ఇస్లావత్ చిన్నరాములు 1.6లీటర్ల నాటుసారా అమ్ముతూ రెండు నెలల క్రితం పట్టుబడ్డాడని, ఇతనిని స్థానిక మండల రెవెన్యూ అధికారికి అప్పగించగా బైండోవర్ చేశారని, భవిష్యత్తులో మళ్లీ నాటుసారా విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించి విడిచిపెట్టగా, తండావాసి చిన్నరాములు మళ్లీ యథావిధిగా నాటుసారా తయారు చేస్తూ దొంగచాటుగా విక్రయాలు చేస్తున్నారని తెలిసి నిఘా వేసి గురువారం పట్టుకుని ముందే పేర్కొన్న విధంగా రు.లక్ష జరిమానా విధించినట్లు జడ్చర్ల ఎక్సైజ్ ఎస్సై నాగరాజు తెలిపారు.


నాటుసారా అమ్ముతూ పట్టుపడ్డ పోతు గుట్టతండావాసి ఇస్లావత్ చిన్నరాములు

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి**

**వనపర్తి రూరల్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఉదయం పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వ్యక్తిగత పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన వేడి భోజనం అందించాలని అన్నారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భోజనానికి ముందు భోజనం తర్వాత సబ్బుతో చేతులు కడుకోవాలని అన్నారు. విద్యార్థులకు జ్వరం లక్షణాలు ఉన్నట్టయితే వెంటనే తగు చర్యలు తీసుకోని దగ్గరలో ఉన్న ప్రాథమిక కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని వసతి గృహ సంక్షేమ అధికారి సిబ్బందికి ఆదేశించారు. ప్రతి ఆదివారం వసతి గృహంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బంది విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి బి.జి అమృత సాగర్ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న బీరం సుబ్బారెడ్డి

## విగ్రహాల ప్రతిష్టాపనకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంమైన ఆత్మకూరు పట్టణంలో వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక విగ్రహాలను సృష్టించేవారు పోలీసుల అనుమతి తప్పనిరిగా తీసుకోవాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆత్మకూర్ ఎస్సై నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన గురువారం రోజు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని వివిధ కాలనీలలో విగ్రహాలను ప్రతిష్టించేవారు. యాజమాన్యం పూర్తిగా బాధ్యత తీసుకొని సౌండ్ సిస్టం కోసం గానీ విగ్రహాల ప్రతిష్టాపన కోసం గాని తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని పోలీసు సూచనల మేరకే యాజమాన్యం నడుచుకోవాలని తెలిపారు. శనివారంరోజు విగ్రహాల ప్రతిష్టాపన కోసం ఏర్పాటుచేసుకుంటున్న సందర్భంగా శుక్రవా రం సాయంత్రం వరకు కచ్చితంగా పోలీసులు అనుమతి తీసుకోవాలని ఇప్పటికే శాంతి కమిటీల ద్వారా వినాయక చవితిని ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు సమావేశాలు ఏర్పాటు చేశామని ఇందుకుగాను ప్రతి ఒక్కరూ పోలీసులకు సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు.


ఆత్మకూరు ఎస్సై నరేందర్

## నూతన విద్యుత్ శాఖ అధికారికి సన్మానం

**పెబ్బేరు సెప్టెంబర్5 ప్రభాతవార్త :** పెబ్బేరు బదిలీపై నూతనంగా విచ్చేసిన విద్యుత్ శాఖ ఏఈ కిరణ్ కుమార్ పెబ్బేరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు విద్యుత్ సబ్ స్టేషన్‌కు వెళ్లి, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సీనియర్ నాయకులు బురమోని రాములు యాదవ్, మాజీ డైరెక్టర్ రాములు, నరసింహా నాయుడు, తాటి కొండా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలి : కలెక్టర్

**గద్వాల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎం.ఎ.ఎల్.డి కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా యు.పి.ఎస్.సి సివిల్ సర్వీసెస్ పరిక్షల ఓరియంటేషన్ ప్రోగ్రామ్ కు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సర్వీస్ ఎగ్జామ్స్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులకు పరీక్షల యొక్క సిలబస్, ప్రిపరేషన్ పై అవగాహన కల్పించడం అన్నారు. జిల్లా కలెక్టర్ తమ వ్యక్తిగత, వృత్తిగత రంగాలలో సొంత అనుభవాలను వివరించారు. ఐఎఎస్ స్థాయికి చేరుకోవాలంటే, ప్రతి ఒక్కరిలో నూ నిరంతరం శ్రమ, పట్టుదల , ప్రేరణా ఎంతో కీలకమని అన్నారు. పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించాలంటే కేవలం ఒక రోజు మాత్రమే కాకుండా ప్రతిరోజు క్రమంగా చదువుకోవడం అవసరమని అన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించి, ఒక ఉద్దేశంతో చదవాలని అన్నారు. సిలబస్, మోడల్ పేపర్లు, బేసిక్స్, న్యూస్ పేపర్ వీటి దృష్ట్యా పరిక్షలకు సిద్దం అవ్వాలని అన్నారు. హార్డ్ వర్క్ తో పాటు స్మార్ట్ వర్క్ ప్రాధాన్యం కలిగి ఉండలాని, ఆన్లైన్ క్లాసులు, గ్రూప్ స్టడి ద్వారా నాలెడ్జ్ పెంపొందించుకోవడం అవసరమని అన్నారు. గ్రూప్ వారిగా సబ్జెక్టులను చదవడం, డిస్కస్ చేయడం వల్ల టైమ్ సేవ్ చేయడమే కాకుండా, మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదపడుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు మాట్లాడుతూ తమ వృత్తి అనుభవాలను పంచుకుంటూ, యువతకు స్ఫూర్తి కల్పిస్తూ, కఠిన శ్రమతో కూడిన ప్రణాళికను పాటిస్తే తప్పకుండా విజయాలు సాధించగలమని అన్నారు. హైదరాబాద్‌లో మాత్రమే కాదు, గద్వాలలో కూడా సివిల్స్ కు సిద్ధమవుతున్న విద్యార్థులకు మంచి కోచింగ్ క్లాసులు అందిస్తామని తెలిపారు. ఏదైనా చేయగలమనే ఆత్మవిశ్వాసం, నమ్మకం ఉండాలని, నీలో ఉన్న బద్ధకాన్ని, అపనమ్మకాన్ని నా వల్ల కాదు అని ఆలోచనలను తీసి వేసి చక్కటి ప్రణాళిక చేసుకొని చదివితే ఇతరులకు ఆదర్శంగా నిలవగలమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఒక మంచి నిర్ణయం తీసుకొని ఉన్నత లక్షణాలు వైపు మంచి వెళ్లాలని కోరారు. మహిళలకు 33 % రిజర్వేషన్ కల్పించడం ద్వారా, యువతులకు గొప్ప అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం డ్రగ్స్ వల్ల జరిగే దుష్ఫలితాల, షీటీం పోస్టర్స్, ట్రాఫిక్ నియమాల పోస్టర్స్ జిల్లా కలెక్టర్ తో కలసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.కాలందర్ భాష, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, ఈ.డి.ఎస్.సి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ చంద్ర మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్,ఎస్పీలు, పాల్గొన్న విద్యార్థులు

## తపోవన్ పాఠశాల ఔదార్యం..

**మృతి చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి చేయూత**

**రూ. 85 వేలు, 50 కేజీల బియ్యం అందజేత**

**పిల్లల విద్యకు సహకారం**

**ఉపాధ్యాయ దినోత్సవం రోజు నిర్ణయం**

**దేవరకద్ర, సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం డోకూర్ తపోవన్ ప్రైవేట్ ఉన్నత పాఠశాల తమ ఔదార్యాన్ని చాటుకుంది. తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు మృతి చెందడంతో ఆ ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో గురువారం సాయంత్రం ఏర్పాటు ఓ కార్యక్రమంలో పాఠశాల ఈ నిర్ణయం తీసుకున్నది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తపోవన్ ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేసే కౌకుంట్ల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు నాగరాజు గత మూడు నెలల క్రితం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నారు. మృతుడు నాగరాజు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. అయితే తమ పాఠశాలలో పని చేస్తూ మృతి చెందిన నాగరాజు కుటుంబానికి అండగా నిలవాలని తపోవన్ పాఠశాల యాజమాన్యం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆ కుటుంబానికి తమవంతు సహకారం అందించాలని అందరు సమిష్టిగా ఓ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మృతుడు నాగరాజు భార్యకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తరపున రూ. 85 వేలతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అంతే కాకుండా ఆ కుటుంబంలోని ఒకరికి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు తమ పాఠశాలలో ఉచిత విద్య అందించాలని నిర్ణయించారు. అలాగే మరొకరికి ఉచిత విద్యతో పాటు కావలసిన అన్ని వసతులు సమకూర్చాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. తపోవన్ ఉన్నత పాఠశాల తీసుకున్న ఈ నిర్ణయాన్ని అందరూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్‌రెడ్డితోపాటు ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింలు, అమీర్, అనురాధ, ఉమ, సబిహా, అపర్ణ, పావని, కళ్యాణి, స్వాతి, స్వప్న, శిరీష, భార్గవి, గౌతమి, కరిష్మా, గీతలతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఉపాధ్యాయ బృందం

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం


ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానిస్తున్న మంత్రి

**కొత్తకోట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా మదనపురం మోడల్ స్కూల్లో తెలుగు పండితునిగా విధులు నిర్వహిస్తున్న తూర్పింటి నరేష్ ఎన్నికైన సందర్భంగా ఎక్సైజ్ , ప్రొహిబిషన్ మినిష్టర్ జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాశాఖాధికారి డా.గోవిందరాజులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు రావడం సంతోషంగా ఉందని నరేష్ తెలిపారు.

## జిల్లా ఆసుపత్రిలో 3రోజుల సదరన్ క్యాంపులు

**గద్వాల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రతి మంగళవారం, బుధవారం, శుక్రవారం సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల వికలాంగులు మొదట మీసేవ కేంద్రాలలో ఈనెల ఆఖరి వరకు సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తర్వాత సర్టిఫికెట్స్ కొత్తవి / రెన్యూవల్ చేసుకోవడానికి వీలవుతుందని అన్నారు. నిర్ణయించిన తేదీల ప్రకారం ప్రభుత్వ హాస్పిటల్ నందు హాజరు కావాల్సిందిగా కోరారు. ఈనెల 10,17,24 తేదీలలో కంటి వికలత్వం గల వారికి 11,18,25 తేదీలలో శారీరక వికలత్వం గల వారికి,12,19,26 తేదీలలో శారీరక, మానసిక వికలత్వం గల వారికి 13,20,27 తేదీలలో చెవిటి,మూగ వికలత్వం గలవారికి ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు, హాజరైన వారికి అదే రోజు సదరం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.


## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సిపిఐ డిమాండ్

**వీపనగండ్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో భారీ వర్షాల వల్ల నష్టపోయిన అన్ని వర్గాల రైతులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వంక గోపాల్ డిమాండ్ చేశారు. వీపనగండ్ల మండలం బొల్లారం, కొర్లకుంట గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను, ఇండ్లను, రోడ్లను గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో రైతుల వరినాట్లు వరదలకు కొట్టుకుపోయి, నీరు నిలిచి మునిగిపోయి నష్టపోయారన్నారు. ఒక్క బొల్లారంలోనే 25 ఎకరాల వరి నాట్లు నీట మునిగినవి అని అన్నారు. భీముడి 27 కాలువ తెగి, పెద్ద చెరువు అలుగు పారి బొల్లారంలో వరి నాట్లను ముంచెత్తాయన్నారు. వరి చేలు కొట్టుకుపోగా పొలాలో ఇసుక మేటవేసిందన్నారు. వరి సాగుకు ఎకరానికి పెట్టుబడి ఖర్చు కనీసం రూ. 35000 అవుతుందని, రూ.25 వేలైన నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ప్రకటించిన 10000 సరిపోవన్నారు. బొల్లారంలోనే దళితులు చిన్న గోవిందు, పెద్ద గోవిందు ఇండ్లు వర్షాలకు కూలిపోయి, కమ్మల గుడిసె వేసుకొని దానిపై వర్కు కప్పుకొని నివాసం చేస్తున్నారన్నారు. ప్రాథమిక పాఠశాల మూడు గదులు దెబ్బతిన్నాయని, ఒక గది పరిస్థితి ప్రమాదకరంగా ఉందన్నారు. జిల్లాలో వరి, వేరుశనగ, ఆముదం, జొన్న తదితర పంటలు దెబ్బతిన్నాయన్నారు. చెరువులు కుంటలు, కేఎల్ఐ భీమా ప్రాజెక్టుల కాలువలు, రోడ్లు దెబ్బతిన్నాయని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలన్నారు. ఎమ్మార్వో, మండల వ్యవసాయ అధికారి బృందాలు గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు సహాయం అందించాలన్నారు. ప్రభుత్వం అలసత్వం వహిస్తే మండల కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సిపిఐ మండల కమిటీ సభ్యుడు ఎం కుర్మయ్య, బొల్లారం గ్రామ శాఖ కార్యదర్శి చలమారెడ్డి, మహిళా సమాఖ్య నాయకులు వంక సుజాత, సిపిఐ నాయకులు వినోద్, యాదగిరి, గోవిందు, శివ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.


వర్షానికి మునిగిపోయిన వరి పొలాన్ని పరిశీలిస్తున్న సిపిఐ బృందం

## బీఆర్ఎస్ మైనార్టీ నాయకుని గురుభక్తి..

**భూత్పూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** తనకు పాఠాలు బోధించిన గురువుకు బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు మొహ్మద్ సాధిక్ గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తన గురువైన జైదు శంకరయ్యను శాలువ, పూలమాలతో సత్కరించి తన గురుభక్తిని చాటుకున్నారు. శంకరయ్య గడచిన మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయుడిగా కొనసాగి ఎందరో తన విద్యార్థుల్ని ఉత్తమోత్తములుగా తీర్చిదిద్దారు. తన శిష్యులలో ఒకరైన సాధిక్ రాజకీయ నాయకుడిగా ఎదిగారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తన గురువైన జైదు శంకరయ్యను సాధిక్ సత్కరించారు.



## పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అండగా నేనున్నా : మాజీ ఎమ్మెల్యే

**మహ్మదాబాద్, సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండే వ్యక్తి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అని మహ్మదాబాద్ మండల ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. మండల పరిధిలోని వెంకటరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త బోడి వెంకటయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గురువారం వెంకటంరెడ్డిపల్లి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరిమర్శించారు. అలాగే గత నెలలో షేక్‌పల్లి గ్రామానికి చెందిన మహ్మద్ హాజీమ్ గుండెపోటుతో మరణించారు. ఆ మృతుడికి ఇప్పటివరకు రైతుభీమా రాలేదని తెలుసుకుని హాజీమ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సరైన పత్రాలు తీసుకుని వీరికి రైతుభీమా వచ్చేలా చూడాలని మండల వ్యవసాయ అధికారికి తెలియజేశారు. అక్కడి నుండి దేశాయిపల్లి గ్రామంలో గంగరాజు, చిన్న లాలయ్య అనారోగ్యంతో మరణించాడన్న విషయం తెలుసుకుని లాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డిపల్లి, మాజీ సర్పంచ్‌లు శమంతకమణి, బాలవర్ధన్‌రెడ్డి, అంజయ్య, యువ నాయకులు జోగుకృష్ణరెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, ఇప్పటి సాయి, మంగలి శివ, చందు పాల్గొన్నారు.

## తగ్గిన కోయిల్‌సాగర్ నీటిమట్టం

**ఒక షెట్టర్ తెరిచి నీటి విడుదల**

**దేవరకద్ర, సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** జిల్లాలోని భారీ నీటి పారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ నీటిమట్టం గురువారం సాయంత్రంనాటికి 31.6ఫీట్లకు తగ్గింది. దీంతో కేవలం ప్రాజెక్టు ఒక షెట్టర్‌మాత్రమే తెరిచి నీటినిదిగువకు విడుదల చేస్తున్నారు. వర్షాలు కురవకపోవడంతో పాటు ప్రాజెక్టు ఎగువప్రాంతంలో నుండి ప్రాజెక్టులోకి వచ్చి చేరే కోయిలకొండ, అంకిళ్ళ వాగుల ఉధృతి బాగా తగ్గడంతో ప్రాజెక్టులో నీటిమట్టం క్రమేపి తగ్గుతూ వస్తుంది.

## అత్యాచారయత్నానికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు లక్ష్మిశ్యామ్ సుందర్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పేట తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 31వ తేదీన ఆదివాసి గిరిజన మహిళ రాఖీ కట్టడానికి వాళ్ళ కుటుంబ సభ్యుల ఇంటికి వెళుతున్న సందర్భంలో ఆటో డ్రైవర్ ఆ మహిళను ఆటోలో తీసుకెళ్లి ఎవరూ లేని చోటికి ఆమెను తీసుకెళ్లి అత్యాచారం చేసి కొట్టి చంపడం జరిగింది. ఆ మహిళ కొన ఊపిరితో గ్రామస్తుల సహకారంతో ఆదిలాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత మహిళలపై భద్రత కరువైందన్నారు. అనేకమంది మహిళలను అత్యాచారం చేస్తుంటే ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరి స్తుందన్నారు. ఈ గిరిజన మహిళపై అత్యాచార హత్యాయత్నం చేసిన వారిపై అట్రాసిటి కేసు, హత్యాయత్నం కేసు కూడా నమోదు చేయా లని బిజెపి జిల్లా మహిళా మోర్చా డిమాండ్ చేస్తున్నామన్నారు. వినతిపత్రం అందించిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నందు నామాజీ, కౌన్సిలర్ ప్రమీలాబాయ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు నర్సమ్మ, బిజెపి జిల్లా నాయకులు శ్యామ్ సుందర్‌గౌడ్, రఘురా మయ్యగౌడ్, సుజాతతో పాటు తదితరులు పాల్గొన్నారు.


తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## మల్దకల్ దేవాలయం సందర్శించుకున్న ఐఏఎస్ గిరిజా శంకర్

**మల్దకల్ సెప్టెంబర్, 5 ప్రభాతవార్త:** కోరిన కోరికలు తీరుస్తూ భక్తుల కొంగుబరగారమై నిలిచిన ఆదిశిలావాసుడు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్గా పనిచేసి ప్రస్తుతం విజయవాడ జిల్లా కలెక్టర్గా పని చేస్తున్న గిరిజా శంకర్ సతీసమేతంగా గురువారం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి తిమ్మప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద్ రావు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం చిత్రపటం కలెక్టర్ కి బహుకరించారు.

## అల్లంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక

**జీవోను విడుదల చేసిన ప్రభుత్వం**

**ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్,వైస్ చైర్మన్**

**ఇటిక్యాల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** ఎన్నాళ్లుగా ఎదురుచూస్తున్న అల్లంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ మెంబర్లను ఎంపిక చేస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఐజ మండలం మింగిదొడ్డి గ్రామానికి చెందిన దొడ్డప్ప. రాజోలి మండలం పచ్చర్ల గ్రామానికి చెందిన కుమార్ వైస్ చైర్మన్ గా మరో 12 మందిని కమిటీలో సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాదులో ఏఐసీసీ కార్యదర్శి చత్తీష్ ఘడ్ రాష్ట్ర ఇన్చార్జి అయిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను ఆయన నివాసంలో కలిసి జీవో కాపీని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మార్కెట్ కమిటీలో 12 మంది సభ్యులుగా నియమించగా రుక్మానందరెడ్డి, చిన్న కృష్ణా రెడ్డి, కృష్ణయ్య, నాగరాజు, సులోచన, చిన్న మస్తాన్, శ్రీకాంత్, లక్ష్మీంధర్ రెడ్డి, రంగస్వామి, వెంకటేష్, హమ్మద్‌లను సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాకు అవకాశం ఇచ్చి అల్లంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వైస్ చైర్మన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎన్నికై జీవో కాపీని అందుకొని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను సన్మానించిన నూతన చైర్మన్,వైస్ చైర్మన్







నిందితుడిని ఉరి తీయాలంటూ నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, సభ్యులు

## నిందితుడిని ఉరితీయాలి..

(మొదటి పేజీ తరువాయి)

జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి పిలుపు మేరకు మహబూబ్‌నగర్ మహిళా మోర్చా జిల్లాఅధ్యక్షురాలు సాహితిరెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాహితిరెడ్డి మాట్లాడుతూ రోజుకో రేప్,గంటకో అఘాయిత్యం ఇదేనామార్పు అంటే అనిప్రశ్నించారు. మహిళా భద్రతకు అభయ మివ్వని హస్తానికి అధికారమెందుకని దుయ్యబట్టారు.ఆసిఫాబాద్ జిల్లాకు సంబంధించిన ఆదివాసీ ఆడబిడ్డపై ఆగస్టు 31న జరిగిన అత్యాచారం, హత్యాయత్నం జరిగిన ఘటనపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదన్నారు. అత్యాచారమే అని కుటుంబ సభ్యులు మీడియాసాక్షిగా చెప్పినా పక్కతోవ పట్టించే తీరును నిరసిస్తూ మహిళకి న్యాయం జరగాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. వెంటనే నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి, అత్యాచార, హత్యాయత్నం కేసులు పెట్టి ఉరిశిక్ష విధించి బాధిత మహిళకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. లేని ఎడల జిల్లా మహిళా మోర్చా తరపున ముందు ముందు చేపట్టబోయే కార్యక్రమాలు తీవ్రతరంగా ఉంటాయని సాహితిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజారెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయశ్రీ, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు యాదయ్య, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవిందునాయక్, మహిళా మోర్చా నాయకురాలు బాలకృష్ణమ్మ, వెంకటేశ్వరమ్మ, లక్ష్మి, వివిధ మండల మహిళా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## విద్య సమాజ పరివర్తనలో అగ్ర భాగం..

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలను చదివించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితులు చిన్నా భిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కొంత మంది విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అందువల్ల పిల్లలు వారి తల్లిదండ్రులలో తరచు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. సమాజాన్ని సంస్కరించే వ్యక్తులుగా ఉపాధ్యాయులు నిలవాలని వారి అవసరాలు వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు అప్పుడప్పుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలకు వెళ్ళాలని తద్వారా తమ మనస్సుకు విశ్రాంతి పొందాలని సూచించారు.


**అసహనం వ్యక్తం చేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు :** అసహనం వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి ఉపాధ్యా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పిలిచి నన్ను అవమానం చేశారు. జిల్లా కలెక్టర్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ నేతగా 40 సంవత్సరాలుగా రాజకీయాంలో ఉన్నానని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా క్యాబినెట్ ర్యాంక్ స్థాయి హోదా ఉండి ఉపాధ్యాయ సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ఫోటో సరిగ్గా పెట్టక పోవడం,అసహనం వ్యక్తం చేశారు. దీనిని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు, మళ్లీ పునరావృతం కాకుండా చూడాలి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జి చిన్నారెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టింది తమిళనాడులోని తిరుత్తనూర్ లో అయిన మన తెలుగువాడు అని గర్వంగా చెప్పుకోచ్చారు. ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన సర్వేపల్లి కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఉపరాష్ట్రపతి గాను రెండవ రాష్ట్రపతి గాను పనిచేశారని కొనియాడారు. ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణనీ స్ఫూర్తిగా తీసుకోవాలని తమవృత్తికి న్యాయం చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిద్దాలని సూచించారు.పిల్లలు తమఉపాధ్యాయులను అనుకరిస్తారని అందువల్ల ఉపాధ్యాయులు ఉత్తములుగా ఉంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వనపర్తి జిల్లాను విద్యలో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు.ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తుందని ఉపాధ్యాయులకు సమాజాన్ని తీర్చిదిద్దే గొప్ప అవకాశం ఉన్నందున దానిని సద్వినియోగ చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద దాదాపు 500 పాఠశాలకు 13.50 కోట్ల నిధులతో మౌలిక వసతులు కల్పించిందన్నారు. ఉపాధ్యాయుల నుండి సమాజం ఎంతో ఆశిస్తుందని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. తమ గురుతర బాధ్యతలను విస్మరించకుండా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని విద్యార్థులకు పాఠాలు భట్టి పట్టేవిధంగా కాకుండా అర్థం అయ్యే విధంగా బోధించాలని సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశానికి వెన్నుముక లాంటి వారిని ఉత్తమ సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు.సర్వేపల్లి రాధాకృష్ణను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా 52 మంది ఉపాధ్యాయులను మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ శాలువాలు, మెమోటోలతో సన్మానం చేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, మార్కెట్ యార్డు చైర్మన్, శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ పి.మహేష్, మోటివేటర్ భాస్కర్‌గుప్త,ఉపాధ్యాయ సంఘాలనాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లం అక్రమ రవాణా ముఠా అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఎండి రఫీని అరెస్టు చేసినట్లు తెలిపారు. దాడుల్లో మహబూబ్‌నగర్ ఎక్సైజ్ ఏఈఎస్ శ్రీనివాస్, సిఐలు బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శారద, విప్లవరెడ్డి, ఎస్సై సృజన్‌రావు, నాగరాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అయితే బెల్లం సరఫరా చేస్తున్న వాహనాలను పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి అభినందించారు.

## గండి పడిన డీ-82 కాల్వకు వెంటనే మరమ్మత్తులు చేయాలి



గండి పడిన కాల్వను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**వెల్దండ, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** మండలంలోని లచ్చపురం సమీపంలో కేఎల్ఐ డీ-82 కాల్వకు మంగళవారం రాత్రి గండి పడటంతో వర్షపు నీరు మొత్తం పంట పొలాలకు వెళ్లి పంట పొలాలు నీట మునిగాయి. దీంతో బీఆర్ఎస్‌నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గండి పడిన కేఎల్ఐ కాల్వను పరిశీలించారు. గండి పడిన కాల్వకు వెంటనే మరమ్మత్తులు చేపట్టి రైతులకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాల్వ చివరి ఆయాకట్టు నాగిళ్ల వరకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలే అశోక్, కొండలుయాదవ్, పిల్లి శ్రీను ముదిరాజ్, మల్లేష్, కిష్టయ్య, వరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో హెచ్‌ఐవి పరీక్షలు నిర్వహించాలి

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు పనిచేస్తున్న ఎమ్.ఎల్.హెచ్.పి లకు వైద్యాధికారులకు నిర్వహించిన ఒక రోజు జిల్లా స్థాయి హెచ్.ఐ.వి స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమం నకు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి సాయినాథ్ రెడ్డి, జిల్లా ప్రోగ్రాం అధికారి రామచంద్రరావు, జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. పరిమళ, జిల్లా ఎంసిహెచ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంజుల పాల్గొన్నారు. రమేష్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్, చంద్రశేఖర్ జిల్లా ట్యూటర్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఇప్పటినుండి ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు హెచ్‌ఐవి స్క్రీనింగ్, పరీక్షలు నిర్వహించాలని వచ్చే అవుట్ పేషెంట్ నందు 20శాతం మందికిఈ పరీక్షలు నిర్వహించాలని, ప్రాథమిక స్థాయిలో నిర్ధారమైన రోగులను జిల్లా కేంద్రం నందున్న ఐ.సి.టి.సి కేంద్రానికి పంపించాలని,వారి పరిధిలోనిగర్భవతులకు, అలైంగిక వ్యాధుల బారిన పడిన వారికి, స్వచ్ఛందంగా పరీక్షల చేయించుకొనుటకు వచ్చిన వారందరికి హెచ్‌ఐవి పరీక్షలు నిర్వహించాలని, హెచ్.ఐ.వి బారినపడిన వారిపట్ల శ్రద్ధతో వారికి ఆరోగ్య సేవలు అందించాలని అందుకుతగ్గ పరీక్షా కిట్లనుపంపించడం జరుగుతుంది.అందరూ హెచ్‌ఐవి కార్యక్రమంపట్ల సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్లను శ్రీనివాస్ కొండా, మహేశ్వరచారీ, జిల్లా డేటా మేనేజర్లు వెంకటకృష్ణ రెడ్డి, అశోక్ కుమార్, సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఎట్టకేలకు కౌన్సిల్ సమావేశం

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై పరిష్కరించేందుకు గత నెలలో 28 నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశాన్ని భారీగా కురిసిన వర్షాల కారణంగా గురువారం అట్టహాసంగా కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేశ్ అధ్యక్షతన నిర్వహించారు. నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో 25 ఏజెండా అంశాలను రూపోందించి ఆమోదించడం కోసం ప్రతిపాదనలు కౌన్సిల్ దృష్టికి తీసుకోచ్చారు. 25 ఏజెండా అంశాలను అకౌంటెంట్ అధికారం కృష్ణయ్య అంశాలను చదివి వినిపించారు. సమావేశం నడుస్తున్న తరుణంలోనే బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఎజెండా పూర్తిగా తప్పులతడకలా తయారుచేసినవి వారి సొంత ప్రయోజనాల కోసమే ఎజెండాను రూపోందించినట్లు వారు ఆరోపించారు. ప్రజాధనాన్ని లూటీ చేసే విధంగా ఎజెండా అంశాలను రూపోందించారని తప్పు పట్టారు. మున్సిపాలిటీ కార్యాలయంలో కుర్చీలు, కొనిగేలు చేయడానికి 8 లక్షలు ఎజెండాలో పొందుపరచడం, కార్యాలయంలో మూత్రశాలలు బాగు చేయడానికి ఐదు లక్షలు, బ్లీచింగ్ పౌడర్ సున్నం కొను గోలు కోటి రూపాయలకు అవినీతికి పాల్పడ్డారని, వాటర్ సెక్షన్‌లో



మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ పుట్టపాకల మహేశ్



హాజరైన మున్సిపల్ కౌన్సిలర్లు

మైనర్ రిపేర్లు చేయడానికి ఇష్టం సారంగా లక్షలు వెచ్చించారంటూ ఆరోపించారు. మున్సిపాలిటీలో ఒక్కడే కాంట్రాక్టర్ ఉన్నట్లుగా ఒక్కడికే అన్ని పనులు ఇవ్వడం వారి తప్పు పట్టారు. సమావేశం నడుస్తున్న కొద్ది క్షణాల్లోనే బిఆర్ఎస్ కౌన్సిలర్ అంతా గట్టు యాదవ్, వాకిటి శ్రీదర్, కాగితాల లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, భారతి, ఉన్నిసా బేగం, కంచె రవి, ఇద్దరు కో ఆప్షన్ సభ్యులు సమావేశం నుండి వాకౌట్ చేస్తు బయటికి వచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను కౌన్సిల్ సిడిఎంఏ కు సరెండర్ చేస్తు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కమిషనర్ వచ్చి ఇన్ని రోజులు అవుతున్న ప్రజా సమస్యలను పెడచెవి పడుతూ కౌన్సిలర్ల, ప్రజాప్రతినిధులకు స్పందించకుండా ఎప్పుడు కలెక్టర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారని ఆరోపించడం వల్ల కమిషనర్ పూర్ణచందర్‌ను కౌన్సిల్ సరెండర్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. కౌశల్ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్ వెంకటేశ్, బ్రహ్మాచారి, లక్ష్మి,సుమిత్ర, సత్తెమ్మ, జయసుధ, అధికారులు ఆర్వో, ఇంచార్జి సానిటరి ఇన్స్పెక్టర్ ఉమామహేశ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే

**మక్తల్,సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం మక్తల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని విశ్రాంత ఉపాధ్యాయులను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్లాలని, ఉపాధ్యాయులు అంటే సమాజానికి అపారమైన గౌరవం అని ఈ ప్రాంతంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ తనవంతు పూర్తి సహకారం అందిస్తామని త్వరలో పెన్షనర్స్ సంఘానికి భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘఅధ్యక్ష, కార్యదర్శులు బి.గోపాలం,బి.భాస్కర్, కోశాధికారి సిద్ధి లింగయ్య, బి.సంజన్న, ఎం. భాస్కర్‌రెడ్డి, సూర్యప్రకాష్, రాంచందర్, వెంకటయ్య, కిష్టయ్యగౌడ్, అరుణ, సుజాత, నర్సమ్మ, విద్యావతి, ప్రేమలత,



తులసప్ప,జగదీష్, సత్యనారాయణ, నాగిరెడ్డి, వాస్తు కృష్ణయ్య, నారాయణరెడ్డి, మల్లికార్జున్, సయ్యద్ మౌలానా, కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌గౌడ్, బోయరవి, కట్ట సురేష్, గణేష్, నాగేందర్, వందమంది విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో జైలు శిక్ష

### నిందితుడికి రెండు సంవత్సరాల ఎనిమిది నెలలు, 400 రూపాయల జరిమానా

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** వీపనగండ్ల ఎస్సై నందికర్ కేసు యొక్క వివరాలు తెలుపుతూ వీపనగండ్ల మండలం తూముకుంట గ్రామానికి చెందిన బత్తుల ఎల్లమ్మ తన పొలం దగ్గర నుండి ఇంటికి వస్తుండగా మార్గమాధ్యంలో ఇద్దరు వ్యక్తులు ఒక బైక్ పై వచ్చి తన మెడలో గల పుస్తెలతాడును గుంజుకుని ఎత్తుకొని పోయినారు. అట్టి పుస్తెలతాడు విలువ 60 వేల రూపాయలు అని దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై వహీద్ అలీ బేగ్ కేసు నమోదు చేయడం జరిగింది. తదుపరి ఎస్సై రాము ప్రస్తుత రేవల్లి ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్ఐ విచారణ చేసి మొగిళ్ల గోపాలకృష్ణ మొగిల్లా వెంకటయ్య గ్రామం కల్వకోలు పెద్దకొత్తపల్లి మండల వీరిపై కేసుకు సంబంధించిన చార్జిషీట్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నందు ఛార్జ్ షీట్ వేయడం అయింది. అప్పటి నుండి ఇప్పటివరకు కేసు విచారణ జరుగుతుంది. నేరస్తులు తీగలపల్లి గ్రామం ఊరు బయట పోలీసు వారు వాహనాలు తనికి చేస్తుండగా పోలీసులను చూచి తప్పించుకుని పోవుచుండగా వెంబడించి పట్టుకుని పోలీసు స్టేషన్ కు తీసుకుని వచ్చి విచారించగా వీపనగండ్ల మండలం తూముకుంట గ్రామంలో చైన్ స్నాచింగ్ చేశామని పుస్తులతాడును ఎత్తుకుని పోయినాము అని ఒప్పుకున్నారు. అప్పటి నుండి వనపర్తి మొదటి అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్టేట్ కోర్టులో ఈ కేసు నడుస్తుంది. 10 సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ రాజేశ్ , కోర్టు కానిస్టేబుల్ రాజేందర్, పీసీ 2617 సాక్షులను జడ్జి ముందర ప్రవేశపెట్టి వాదోపవాదములు విన్న మొదటి అడిషనల్ జడ్జి బండారు శ్రీలత కేసు నేరస్తునిపై నేరము రుజువు కావడంతో నేరస్తునికి రెండు సంవత్సరాల 8 నెలల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 200 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఆదేశానుసారం సిఐ వనపర్తి ఎస్సై వీపనగండ్ల సాక్షులను కోర్టులో సాక్ష్యం ఏ విధంగా చెప్పాలో మోటివేట్ చేయడం జరిగింది. వనపర్తి మొదటి అడిషనల్ కోర్టులో కేసు విచారణ జరిగింది. ఈరోజు మొదటి అడిషనల్ జడ్జి వనపర్తి బండారు శ్రీలత ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తునిపై నేరం రుజువైన అందున నిందితునికి రెండు సంవత్సరాలు 8 నెలల జైలు శిక్ష ఒక్కొక్కరికి 200 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీసు అధికారులను ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్టు చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు విధులు నిర్వహించే పోలీసు సిబ్బందిని అభినందించారు.

## నేరాలను అరికట్టడంపై అవగాహన



కేజీబీవీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఖిల్లాఘణపురం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జిల్లా భరోసా సెంటర్ ఇంచార్జ్ ఎస్సై అంజద్ మేరకు గురువారం బాలికలకు జరుగుతున్న నేరాలను అరికట్టడంపై భరోసా సెంటర్ సపోర్టు పర్సన్ నాగలక్ష్మి సమాజంలో చిన్న పిల్లలు విద్యార్థినుల పైన జరుగుతున్న నేరాలను అదపు చేయడం కొరకు విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు మానసిక ధైర్యం న్యాయ సలహాలు ఆర్థిక చేయూత జీవన నైపుణ్య శిక్షణ తరగతుల అంశాలపైఅవగాహన కల్పించారు.బాధితురాళ్లకు ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తూ మేమున్నామని భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ భరోసా సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ 161 రికార్డ్ స్టేట్మెంట్ సపోర్ట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. హోంగార్డ్ కృష్ణ సాగర్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీంగ్ లో భాగంగా చైల్డ్ మ్యారేజ్ ఆన్లైన్ మోసాలు సెల్ ఫోన్ల వల్ల కలిగే అనర్థాలుఆపద సమయంలో100కు డయల్‌చేయడం మాదకద్ర వ్యాలవల్ల జరిగే అనర్థాలనువివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ప్రశాంతి భరోసా సెంటర్ సపోర్టుపర్సన్‌కి కీర్తి ఉపాధ్యాయురాలు పుష్ప లత, విజయలక్ష్మి, స్వరూప కాత్యాయని శారద కవిత, సుగుణ, శివమణి సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెర హక్కుల కోసం పోరాడాలి

**ఖిల్లాఘణపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** వడ్డెర కులస్తుల హక్కుల కోసం సమాజంలో వడ్డెరలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగడానికి మండల నూతన కమిటీ కృషి చేయాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల కేంద్రంలో మండల వడ్డెర సంఘం నూతన కమిటీని ఆయన ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వడ్డెర కులస్తులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంలో సమాజంలో వెనుకబడి ఉన్నారని వారిని సమాజంలో ముందుకు తేవడానికి కృషి చేయాలన్నారు. మండల అధ్యక్షులుగా ఓర్సు నర్సయ్య ప్రధాన కార్యదర్శిగా సంపంగి లోకయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గా వల్లేపు ఆంజనేయులు గౌరవ అధ్యక్షులుగా సంపంగి రాములు ఇరగ దిండ్ల వెంకట్ రాములు కోశాధికారిగా దాసర్ల మల్లేష్ ప్రచార కార్యదర్శిగా కోర్సు నాగరాజు మహిళా కన్వీనర్ గా దాసర్ల శ్రీవల్లి యువత అధ్యక్షులుగా మల్లెపురవీందర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుండి వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌కు పితృవియోగం



నివాళులర్పిస్తున్న ప్రముఖులు

(మొదటి పేజీ తరువాయి)

వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ జానకి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మన్నె జీవన్‌రెడ్డి, ఏపి మిథున్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ జి. చిన్నారెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డిలు పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. సాయంత్రం కృష్ణారెడ్డి అంత్యక్రియలు జరిగాయి.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**వెల్దండ, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వందేమారతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలను నిర్వహించారు. పలువురు విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ ఎడ్మ మాధవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కళాశాల ఏర్పాటుకు గతంలో 3ఎకరాల స్థలాన్ని అందించి కళాశాల ఏర్పాటు చేసుకోవడంఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కళాశాల ఏర్పాటుతో విద్యార్థులకు చదువు దగ్గరైందని, ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో రాణించాలన్నారు. అనంతరం ఎడ్మ మాధవరెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోఅధ్యాపకులు విజయలక్ష్మి, ప్రవీణా, అంజమ్మ, శివప్రసాద్, రమేష్, శివ, భరత్, శణ్ముఖరెడ్డి ఉన్నారు.



## రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు సన్మానం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నర్సోజీ ఉపాధ్యాయులు

**జడ్చర్ల,సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** కావేరమ్మపేట ప్రాథమిక పాఠశాలలో జడ్చర్ల పట్టణంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయులు నర్సోజి ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం నర్సోజిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి గోనెల రాధాకృష్ణ,ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌గౌడ్, ఉపాధ్యాయులు హర్ష, పద్మావతి పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

**కృష్ణ,సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి తెలంగాణ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న నిర్వహించే సమాచార హక్కు చట్టం పరిరక్షణ చట్టం 2005 అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాలను తహసిల్దార్‌చేతుల మీదుగా విడుదల చేశారు.రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు పతంగి చిన్నయ్య,మండల ప్రధాన కార్యదర్శి జిందప్ప, అసెంబ్లీ నాయకులుసందకృష్ణ,మహదేవ్, భీమరాజు, కృష్ణ పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన అధికారులు

**దేవరకద్ర,సెప్టెంబరు05 ప్రభాతవార్త :** మండలంలో గురువారం ఆయా గ్రామాలలోని పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా గూరకొండ, బస్వాపూర్ గ్రామాలలోని పంటలను పరిశీలించి ఇటీవల కురిసిన వర్షాలకు పంటల ఏమైనా నష్టం జరిగిందా అనే విషయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా పంట నష్టం జరిగినట్లయితే వెంటనే ఆ వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపాలని వారు మండల వ్యవసాయాధికారికి సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి వెంట ఏడిఏ, మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

## కమిటీ సభ్యులు పిఎస్‌కు వచ్చి దరఖాస్తు చేసుకోవాలి : ఎస్సై

**కృష్ణ,సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ దగ్గర మండలంలో అన్ని గ్రామాల గణేష్ కమిటి సభ్యులకు ఎస్సై నవీద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకులను ప్రతిష్ఠించే కమిటి సభ్యులు పిఎస్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, కరెంటు వైర్ల దగ్గర జాగ్రత్త వహించాలని, వినాయకచవితి రోజు నుండి నిమజ్జనం వరకు కమిటి సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తూ సహకరించాలని ఈ 11 రోజులు ఎలాంటి ఆటంకం కలగకుండా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని అందుకు మేము పూర్తిగా సహకారం అందిస్తామని ఎస్సై తెలిపారు.

## బీచుపల్లిలో పూజలు చేసిన నూతన డీసీసిబీ చైర్మన్



**ఇటిక్యాల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ఇటీవల ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్‌గా విష్ణు వర్ధన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆయన గురువారం మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా డీసీసీ బి చైర్మన్గా ఎన్నికైన మొదటి సారి స్వామి వారిని దర్శించుకోగా ఆలయ అర్చకులు మారుతి ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, పుటాన్ దొడ్డి సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి సీఈవో ఎం శ్రీనివాసులు రెడ్డి, స్టాఫ్ అసిస్టెంట్ శ్రీధర్ రెడ్డి సిబ్బంది పుల్లారెడ్డి,పెద్దన్న నాయుడు,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితలకు సన్మానం



**పెబ్బేరు సెప్టెంబర్5 ప్రభాతవార్త:** పెబ్బేరు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, అరుంధతి, దుర్గాప్రసాద్,సన్మానించిన పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ్ వర్ధన్ రెడ్డి, కార్యక్రమంలో తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, రాంపూర్ సహదేవుడు, ఈశ్వర్‌రెడ్డి, నరేందర్,రాజునాయక్, మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ఉట్కూర్,సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో రైతు వేదిక దగ్గర నేషనల్ ఆయుష్ మిషన్ తరపున జీరియాట్రిక్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.శైలజరెడ్డి ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్, ఫార్మాసిస్టు సాయిబాబా, సిబ్బంది చంద్రయ్య, సంతోష్ పాల్గొన్నారు. కార్యక్రమం జిల్లా ప్రోగ్రాం అధికారి డా. సురేష్‌నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ యం. రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వయో వృద్ధులకు అన్ని రకాల ఆరోగ్య సమస్యలను పరీక్షించి, ఉచితంగా మందులు అందించారు. ఈ హెల్త్ క్యాంపులో 85 మందికి చెకప్ చేయగా ఆరుగురికి హైదరాబాద్ ఆయుష్ ఆసుపత్రిలో 10,15 రోజులకు వాళ్ళు ఉచితంగా చికిత్సను చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

■ దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఉపాధ్యాయులే.. ■ఘనంగా సర్వేపల్లి రాధకృష్ణ జన్మదిన వేడుకలు



గురుపూజోత్సవంలో ఎన్టీఆర్ కళాశాల అధ్యాపక విద్యార్థి బృందం

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పిజి అటానమస్ కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపకులంతా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా న్యూటౌన్‌లోని రాజేంద్రనగర్ బ్రాంచ్‌కి చెందిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ వీరలక్ష్మి, డిప్యూటి మేనేజర్ వెంకటేష్, బ్యాంకు సిబ్బంది కూడా కళాశాలలోని అధ్యాపకులందరిని పెన్ను, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొ॥ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గురువు, శిష్యులు తనకన్నా ఉన్నతమైన స్థానంలో ఉండాలని సమాజంలో గౌరవాన్ని దక్కించుకుంటే అదే తమకు గర్వకారణమని భావిస్తారని అంటూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించే అవకాశం ప్రపంచంలో ఒక్క ఉపాధ్యాయులకే దక్కుతుందని అన్నారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు మమతాను బంధం ఉండాలని సూచించారు. భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్‌డా.పద్మ అనురాధ మాట్లాడుతూ ప్రతివిద్యార్థి తన ఉన్నతికి కారకులుఅయిన గురువులను సత్కరించడంమంచిదని గురు శిష్యుల బంధం పవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్, సైన్సెస్ విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొని అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు05 ప్రభాతవార్త:** తరగతి గది ఎప్పటికి తరగని ఒకనిధి అని, ఉపాధ్యాయ వృత్తి అనేది ఉత్తమమైనదని పాలమూరు విశ్వవిద్యాలయప్రొఫెసర్లు వక్తలు కొనియాడారు. గురువారంఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయ ఎంబిఎ విభాగంలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 9ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి ఎన్ఎస్ అర్జునకుమార్ సర్వేపల్లిరాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ వృత్తి ఎన్నుకునే వారు భావి తరాలకు బంగారు బాటలు వేసేలా తయారు చేయాలని కోరారు. ప్రొఫెసర్లు నాగసుధా, జావేద్, అరుంధతిరెడ్డి, ప్రోగ్రాం అధికారి అర్జున్‌కుమార్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు.

**కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో:** జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ రాజేంద్రనగర్ బ్రాంచ్‌లో గురువారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ ఎజాజ్ అలీ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తనలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తూ భవిష్యత్తులో కూడా ఉత్తమమైన ఉపాధ్యాయులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ తకి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**భూత్పూర్, సెప్టంబర్ 5, ప్రభాతవార్త:** మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత, స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతిని భూత్పూర్ మండలంలోని వివిధ పాఠశాలలు, విద్యాసంస్థలు గురువారం ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ సేవల్ని పలువురు కొనియాడారు. పాఠశాలల ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూత్పూర్ పట్టణం లోని బీసీ కాలనీలో ఉన్న ఠాగూర్ మెమో రియల్ స్కూల్‌లో స్కూల్ కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకటయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి వేదాంతిగా, గొప్ప సిద్ధాంతకర్తగా, బనారస్, ఆంధ్రా యూనివర్సిటీలకు ఉప కులపతిగా, రష్యాలో భారత అంబాసిడర్‌గా దేశానికి విశిష్టసేవలందించారని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి సేవల్ని గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు దేశంలో అత్యన్నత బిరుదు భారత రత్న పురస్కారాన్ని అందించింది సత్కరించారన్నారు. ఓ సామాన్య ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విశిష్ట సేవలందించి నందుకుగాను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను భారత రాష్ట్రపతిగా నియమించారన్నారు. అంతకు ముందు డాక్టర్ సర్వేపల్లి1952 నుండి 1962వరకు రెండు దఫాలు భారత ఉపరాష్ట్రపతిగా పనిచేశారన్నారు. డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ అనంతరం 1962లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత రెండో రాష్ట్రపతిగా నియమితు లయ్యారని తెలి పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కాడ్లూర్ చాముండేశ్వరితో పాటు ఉపాధ్యాయులు సంధ్య, మొహ్మదీ, సనా సుల్తానా, రహీమా బేగం, స్వేత తదితరులు పాల్గొన్నారు.

**సాహితీ కాన్సెప్ట్ స్కూల్‌లో:** పట్టణంలోని సాహితీ కాన్సె ప్ట్ స్కూల్‌లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అండ్ప్రిన్సిపాల్ సత్య నారాయణ (సత్యం) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**న్యూ ఎరా హైస్కూల్‌లో :** పట్టణంలోని న్యూ ఎరా హైస్కూల్‌లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పాఠశాలలో కరస్పాండెంట్ క్రాంతికుమార్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ దేశానికి చేసినసేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భరద్వాజ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలో పియు ఎంబిఎ అధ్యాపక, విద్యార్థి బృందం



స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థినీ, విద్యార్థులు

**దయానంద విద్యామందిర్‌లో:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్‌లో ఉన్న దయానంద విద్యా మందిర్‌లో పాఠశాల కరస్పాండెంట్ సురేందర్‌గౌడ్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**పెబ్బేరు సెప్టెంబర్5 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలోని సాగాపురం గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది. ఉపాధ్యాయులు లేనిదే డాక్టర్ గాని ఇంజనీర్ గాని సైంటిస్ట్ గాని విద్యార్థికి మంచి భవిష్యత్తు నడవడిక ముందుండి చూపించే వ్యక్తి ఉపాధ్యాయుడు ఉపాధ్యాయులకు మనం ఎంత చేసినా తక్కువే అని విద్యార్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు మల్లికార్జున్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ జయప్రకాష్, శ్రీనివాసులు, రాధ, లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** నిరక్షరాస్యత అనే చీకటిని తొలగించి అక్షరమనే జ్ఞానాన్ని వెలిగించే గురువుకు వందనం అంటూ శిష్యులు గురువులను సత్కరించే పర్వదినం ఉపాధ్యాయ దినోత్సవం ఈ టీచర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని లాల్‌కోట చౌరస్తాలో గల గౌతమ్ మాడల్ స్కూల్ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ అక్షర జ్ఞానాన్ని వెలిగిస్తున్నఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మండలంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.

**వెల్దండ, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యను, విజ్ఞానాన్ని పంచుతున్న ఉపాధ్యాయ వృత్తిఎంతో గొప్పదైనదని జీహెచ్ఎం వెంకట్‌రెడ్డి, హెచ్ఎం టి.వెంకట్‌రెడ్డిలు అన్నారు. వెల్దండ మండలం రాచూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకొని రావడానికి ఉపాధ్యా యులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులుప్రతి ఉపాధ్యాయుడిని గౌరవించాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు చక్కగా విని ఉన్నత స్థాయిలో రాణించినప్పుడే ఉపాధ్యా యులకు నిజమైన గౌరవం దక్కుతుందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జంగయ్య, కిష్టారెడ్డి, రామకిషన్, మురళి, సుదర్శన్, జైపాల్, సురేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

**ఉట్కూర్, సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న గౌరవ భావంతో ఉపా ధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నపొర్లలో ఆర్ట్ అండ్ డ్రాయింగ్ టీచర్‌గా పని చేస్తున్నటువంటి కె.లక్ష్మణ్ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రాన్ని రక్తంతో గీశారు. ఈ విధంగా గీయడం ఇది మూడవసారి. ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కె. రామచంద్రాచారి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** గార్లపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం సందర్భంగా గార్లపాడులోని వెంకటరామారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తుల చేత విద్యార్థుల చేత ఉపాధ్యాయులకు ఆటలపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్‌కుమార్, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని నిర్వహించినటు వంటి వెంకటరామారెడ్డి, వెంకట రాములు, రమేష్ పతంగి, రమేష్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**జడ్చర్ల టౌన్, సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక బాదేపల్లి పట్టణంలోని గుండప్ప స్కూల్ పాఠశాలలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయదినోత్సవ సందర్భంగా ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం స్థానిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయురాలు ఉమాదేవి, జ్యోతిలను వాసవి క్లబ్ అధ్యక్షులు లగిశెట్టి చంద్రశేఖర్ సన్మానం చేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్‌గా వాసవి యన్.మేడిశెట్టి రామకృష్ణ, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ జిపి ప్రవీణ్, రీజియన్ చైర్మన్ కండె కృష్ణ, రీజియన్ సెక్రెటరీ గోటూరి వెంకటేష్, క్లబ్ సెక్రెటరీ ఆలంపల్లి ప్రదీప్, బాదం రాఘవేందర్, కూన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో పరిషత్‌ఉన్నత పాఠశాల హరిజనవాడ హైస్కూల్లో గురువారంనాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేసి స్వీట్ తినిపించరు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ ,వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ అందరూ కలిసి మున్సిపల్ కౌన్సిలర్స్ సత్యమ్మ ,శరవంద, బి వెంకటేశ్వర్లు, విభూతి నారాయణ ,నక్క నాములు ,జంపన్న, పాషా నాయక్, లక్ష్మి, రవి యాదవ్, చంద్రకళ , ఎల్ఐసి కృష్ణ మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూరి ,ఆదిత్య ,శశాంక్ సాగర్ ,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

**లింగాల, సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** విద్యార్థులు భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, అదేవిధంగా కస్తూర్బాగాంధి విద్యాలయం, పలు పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో ఎస్ఓ శారద, కొండయ్య, శంకరయ్య, పురుషోత్తం, విజయ్‌కుమార్, నరసింహ, శేఖర్, శర్మ, రమేష్, రామచంద్ర, ధర్మసింగ్, యాదమ్మ, శశికళ, చంద్రకళ, మహేశ్వరి, సమీరా, కవితరాణి, సుజాత, రహిమా, పరహన, శ్రావణ్ పాల్గొన్నారు.

**ఇటిక్యాల సెప్టెంబర్, 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 17 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగావారిని ఘనంగా సత్కరించారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఎర్రవల్లి చౌరస్తాలోని ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ అశోక్ కుమార్, ఎంపీడీవో మహమ్మద్ హజర్ మోహియుద్దీన్, రిటైర్డ్ ఎంఈఓ రాజు హాజరయ్యారు. అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని జరుపుకున్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేసి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పనిచేస్తున్న ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయునికి సన్మానం చేస్తున్న విద్యార్థులు





ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు







సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిది

-పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైదా అరీబా తన్వీర్



సర్వేపల్లి రాధక్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని రెయిన్‌బో స్టార్స్ ప్లే స్కూల్‌లో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సైదా అరీబా తన్వీర్ అధ్యక్షతన ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిది, విద్యార్థులు దేశ భవిష్యత్తు నిర్మాతలని, నవ సమాజ నిర్మాత కర్తలని, అలాంటి విద్యార్థులు గురువులను స్మరిస్తూ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యా, విజ్ఞానం, చదువు సంస్కారం, దేశ భక్తిని విద్యార్థుల్లో కల్గించి వాళ్ల సర్వతో ముఖాభివృద్ధికి జీవితాన్ని అంకితం చేసే వారే గురువులని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## ఘనంగా కేసీ గుప్త జయంతి వారోత్సవాలు

**కల్వకుర్తి, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:** వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కీ॥శే॥ కల్వకుంట్ల చంద్రసేన గుప్త జయంతి వారోత్సవాల్లో భాగంగా వాసవీక్లబ్ కేసీజీఎఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో భాగంగా గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని తర్నికల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఘనంగా వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో కప్పి ఘనంగా సన్మానించినట్లు క్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను, సమాజంలోవారి పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ డిస్టిక్ అధికారి ఇరివేంటి రమేష్, వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు, కోశాధికారి దుగ్గి అశోక్, ఉపాధ్యక్షులుపీఎస్.ఎన్.గుప్త, ప్రధానోపాధ్యాయులు ధర్మేంద్రరావుతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

◆ జిల్లా సీజనల్ ప్రోగ్రాం అధికారి డా. శ్రీనివాసులు

**లింగాల, సెప్టెంబరు05 ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సీజనల్ ప్రోగ్రాం అధికారి డా. శ్రీనివాసులు అన్నారు. గురువారం లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి, ఎర్రపెంట గ్రామాల్లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. లింగాల వైద్య సిబ్బందితో కలిసి గ్రామాల్లో పర్యటించి మురుగునీరు, డ్రైనేజీలో నీరు నిల్వ ప్రాంతాల్లో మందులను పిచికారి చేయించారు. గ్రామాల్లో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి రక్త నమూనాలను సేకరించినట్లు తెలిపారు ఈ సందర్భంగా మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. అత్యవసరం ఉన్న వారికి గ్రామాల్లోనే వైద్య సేవలు నిర్వహించి మందులను అందజేశారు. ప్రతి ఒక్కరు కూడా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో భవన్ ఆదిత్య డా. చందులాల్, జిల్లా ఎంపిహెచ్ఇఓ శ్రీను, ఎంపిహెచ్ఇఓ అచ్చంపేట డివిజన్ బిక్కులాల్, డా.శివశంకర్, లింగాల, ఎఎన్ఎం యాదబాయి, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



వైద్య సేవలు చేస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారి డా. శ్రీనివాసులు, వైద్య సిబ్బంది

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**దేవరకద్ర, సెప్టెంబరు 05 ప్రభాతవార్త:** మండలంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిగురువులను విద్యార్థులుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఆయాపాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామివారి లడ్డు ప్రసాదం, పులిహోర ధరను పెంచవద్దు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు05 ప్రభాతవార్త:** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం జాతర ప్రాంగణంలోని అన్నదాన సత్రంలో టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. ఈ టెండర్లలో స్వామివారి లడ్డు ప్రసాదము రూ.20, పులిహోర రూ. 15 ధర పెంచాలని టెండర్‌దారులు కోరడంతో దేవస్థానం వారు ధరలుపెంచుతూ టెండర్‌ప్రక్రియను ప్రారంభిస్తుండగా బిజెపి నేతలు అడ్డుతగిలారు. పెంచిన ధరలకు అనుగుణంగా టెండర్ నిర్వహించరాదని గత సంవత్సరం లడ్డు ప్రసాదం రూ.15 పులిహోర, రూ. 10లకు పెంచుతూ టెండర్ వేశారు. దీని ద్వారా భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారని మరల ధర పెంచడం ఏమిటని దేవస్థాన ఈఓ మదనేశ్వర్‌రెడ్డిని ప్రశ్నించారు. గత సంవత్సరంధరలకు అనుగుణంగా లడ్డు ప్రసాదం, పులిహోర టెండర్‌ను నిర్వహించాలని ఆయన ఈఓకు వినతి పత్రం అందజేశారు. అందజేసిన వారిలో బిజెపినేతలు నంబిరాజు, కురువరమేష్, దశరథ్, శ్రీకృష్ణ ఉన్నారు.

## బండారు సునీతకు ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం



**భూత్పూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి చెందిన యువ కవయిత్రి, ఉపాధ్యా యురాలు బండా రు సునీత ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయురాలి పుర స్కారం అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఈ అవార్డును రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్య క్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి చేతుల మీదుగా బండారు సునీత అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పురస్కారం అందుకున్న బండారు సునీతను పలువురు ప్రశంసించారు.

## ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 05 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం దామరగిద్ద గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు నీలి రామప్పకు పూర్వ విద్యార్థి జాజాపూర్ అమరేష్ శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం విద్యార్థి దశలో విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను తీర్చిదిద్దిన గురువులకు శుభాకాంక్షలు తెలిపారు.

## టెండర్ల ద్వారా రూ. కోటి 11 లక్షల ఆదాయం

లడ్డు ప్రసాదం, పులిహోర తలనీలాల సేకరణ టెండర్ల వాయిదా



టెండర్లు నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది

**చిన్నచింతకుంట, సెప్టెంబరు05 ప్రభాతవార్త:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు కార్తీక మాసంలో ప్రారంభం కానున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలలో వివిధ వ్యాపారాలు నిర్వహిం చుకునేందుకు గాను గురువారం జాతర మైదానంలోని అన్నదాన సత్రంలో ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో టెండర్ల ప్రక్రియను నిర్వహిం చారు. కొబ్బరికాయల టెండర్‌ను 56 లక్షల 20 వేలకు, పూజా సామాగ్రి 20 లక్షల 40 వేలు, టెంకాయ చిప్పల సేకరణ 4 లక్షలు, విద్యుత్ లైటింగ్ 10 లక్షల 75 వేలు, రంగులరాట్నం 20 లక్షలకు హెచ్చుపాట పాడి టెండ ర్‌దారులు దక్కించుకున్నారు. లడ్డు ప్రసాదం, పులిహోర, తలనీలాల సేకరణ టెండర్లు వాయిదా పడ్డట్లు ఆలయ ఈఓ తెలిపారు. గురువారం నిర్వహించిన టెండర్ల ద్వారా ఒక కోటి 11 లక్షల 35 వేల ఆదాయం దేవస్థానానికి వచ్చినట్లు తెలిపారు. గత సంవత్సరానికి పోల్చితే ఈసారి 6 లక్షల 97 వేలు అధిక ఆదాయం రావడం జరిగిందని ఆయన తెలిపారు. మిగతా రెండుటెండర్లను త్వరలో తేదీలను నిర్ణయించి ప్రకటిస్తామని ఆలయ ఈఓమహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భక్తులు గోవర్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.

## పంట నష్టం చేసిన వారిపై డీఎస్పీకి ఫిర్యాదు

**మహ్మదాబాద్, సెప్టెంబరు05 ప్రభాతవార్త:** పాతకక్షలు మనసులో పెట్టుకుని ఎవరూ లేనిసమయంలో పంటకు గడ్డిమందు పిచికారి చేసి పంట నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి ఫిర్యాదు చేసిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని గాదిర్యాల గ్రామానికి చెందిన జమలలాపూర్ నాగరాజు తండ్రి బాలరాజుకు సంబంధించిన భూమి గ్రామ శివారులో సర్వే నంబర్ 124 నుండి 128 వరకు 3 ఎకరాల 20 గుంటల భూమి ఉంది. ఇందుకోసం మార్చి 7న రెవెన్యూ అధికారులతో అనుమతి తీసుకుని బోరు వేయించుకున్నారు. ఆ తర్వాత దాయాదులు అయిన రాంచందర్‌జీ తండ్రి నాగోజీ మార్చి 14న బోరు పక్కన 30ఫీట్ల దూరంలోనే బోరు వేసుకున్నారు. అప్పటి నుండి ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. నాగరాజు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే వాల్టా చట్టం ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఉందని రాంచందర్‌జీ బోరుని అధికారులు సీజ్ చేశారు. అయితే నాగరాజు అతని పొలాన్ని పెంటయ్య అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. అతను వరినాటు పొలం సిద్ధం చేసుకున్నప్పటి నుండి వారితో రామచందర్‌జీ రోజు గొడవ పడుతూ బోరుకు ఉన్న బయలురని తొలగించారు. దీనిపై గతంలో మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పెద్దల సమక్షంలో మాట్లాడుకుందామని గ్రామంలోకితీసుకువెళ్లి పెద్దల సమక్షంలోఒప్పందంకుదుర్చుకున్నారు. అయినా గాని పాతకక్షలను మనసులో పెట్టుకుని వారం రోజుల తర్వాత ఎవరూ లేని సమయంలోనాటిన వరి చేనుకు గడ్డిమందు పిచికారి చేసి నాశనం చేశారు. నాగరాజుకు సంబంధించినపొలంలో పంటనాశనం చేసినవారిపై చట్టరిత్యాచర్యలుతీసుకోవాలనినాగరాజుమహబూబ్‌నగర్‌డీఎస్పీకి ఫిర్యాదు చేశారు.